
పద్మనాభం సమర్పించు రేఖా & మురళీ ప్రొడక్షన్స్
మాంగల్యభాగ్యం
దర్శకత్వం
బి. పద్మనాభం
నిర్మాత
బి. మురళి
లక్ష్మీ ఫిలిమ్స్

పద్మశ్రీ భానుమతి, జయంతి, శుభ, వెన్నిరాడైనిర్మల, నిర్మల, రమాప్రభ, సూర్యకళ

జగ్గయ్య, చంద్రమోహన్, శ్రీధర్, ప్రభాకరరెడ్డి, పద్మనాభం

జయసింధూరి, విజయబాల, సాక్షిరంగారావు, ఎ.ఎల్. నారాయణ, శ్యాంబాబు, హనుమంతరావు, గణేష్

— సాంకేతికవర్గం —

కథ : సుబ్రహ్మణ్యరెడ్డియార్

మాటలు : కొడకండ్ల అప్పలాచార్య

భానుమతిగారి సంగీతం :
శ్రీమతి భానుమతిరామకృష్ణ

సంగీతం : ఎం. ముత్తు
(కే. శే. కోదండపాణిగారి యూనిట్)

శబ్దగ్రహణం: S. రామారావు (భరణి)

సాంగ్స్ రికార్డింగ్ : స్వామినాథన్
(విజయ గార్డెన్స్)

రీరికార్డింగ్ : R. కణ్ణన్ (భరణి)

నృత్యం : హీరాలాల్, పసుమర్తి
కృష్ణమూర్తి, వేణుగోపాల్

మేకప్: P.V. కృష్ణ (రేఖా & మురళి)
రాజగోపాల్, కోటేశ్వరరావు
సెల్వరాజు, అప్పు

దుస్తులు : సెల్వరాజ్

స్టూడియోస్ భరణి, సత్యా, ప్రసాద్

ప్రాసెసింగ్ : R. M. సూర్యప్రకాష్
(విజయా లేబొరేటరీ)

కలర్ : జెమినీ

స్టంట్స్ : పరమశివం

పబ్లిసిటీ చలం ఆర్ట్స్,
శ్రీ కృష్ణా స్టూడియోస్

ప్రెస్‌పబ్లిసిటీ : లక్ష్మీ ఆర్ట్స్ ట్రైలర్స్

ప్రెస్‌రిలేషన్ : శ్రీకృష్ణ (మెరుపు)

స్టిల్స్ : ఎ. శేషారావు

కళ : అనంతరామ్

కూర్పు : R. సురేంద్రనాథరెడ్డి

సహాయకులు : ఎస్. నాగబాబు
జి. చంద్రశేఖరరెడ్డి

డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ
A. R. K. మూర్తి

ట్రిక్ ఫొటోగ్రఫీ : S. S. లాల్

సహాయకుడు : M. G. R. మణి

కెమెరా మెన్ : టి. ఎ. బాలు

ఆపరేటివ్ కెమెరా మెన్ { ఎస్. వి. నవకాంత్, కె. నరసింహాచార్య }

ప్రొడక్షన్ సహాయకులు S. భాషా,
G. బ్రహ్మం, V. అప్పలరెడ్డి

ప్రొడక్షన్ కంట్రోలర్ : కె. వి. రమణ

మేనేజర్ : బి. ప్రకాష్

అకౌంటెంట్ బి. కృష్ణమాచార్య

అసిస్టెంట్ డైరెక్టర్ : వి. రవి

అసోసియేట్ డైరెక్టర్స్ { బి. హనుమంతరావు B. Sc., జి. రంగనాథరెడ్డి }

డిస్ట్రిబ్యూటర్స్ : ఆంధ్ర - నైజామ్ : లక్ష్మీ ఫిలిమ్స్ — సీడెడ్ : బసవరాజు కంబైన్స్

"మాంగల్య భాగ్యం"

కథాసంగ్రహం

నమస్కారం! నా పేరు కళ్యాణి నాకు సంగీతమంటే చాలా ఇష్టం. మా ఆయనకి అది వినాలంటే చాలా కష్టం. తియ్యని గొంతు భగవంతుడు నాకిచ్చిన వరం. ఆ వరాన్ని పదిమందికీ ఆహ్లాదకరంగా పంచాలన్న నా ఆశయాన్ని ఆయన అరికట్టాడు. నేను సహించలేకపోయాను. 'మాంగల్య భాగ్యం' కన్నా స్త్రీకి కావాల్సిందే మరేదీలేదని నాకూ తెలుసు. అయినా మగడు పామై అడుగడుగునా కాటువేస్తున్నప్పుడు ఎంతవరకు సహించగలను? నేను ఆరాధించే సరస్వతిని తాను తూలనాడినప్పుడు నేనెలా భరించగలను?

అది.. నా నూరవ పాటకచేరి. ఆనాడు నా భర్త నన్ను ఆ కచ్చేరీకి వెళ్లొద్దన్నాడు నేను అతన్ని ఎదిరించి కచ్చేరికి వెళ్ళాను. దాని ఫలితంగా ఆయన నాకు విడాకులిచ్చారు. కొమ్మవీడిన కోకిలలాగా పసుపు కుంకుమలతో నేను బ్రతుకుతున్నాను

ఒకనాడు బజారునుంచి నేనొస్తుంటే నా చెల్లెలు వాసంతి, బాబాయ్ మాధవరావుగారు కన్పించారు. కారాపి వాళ్ళని కారెక్కించుకున్నాను. కారణం అడిగాను. వాళ్లు చెప్పిన కథేమిటంటే....నన్ను విడిచిన నా భర్త రఘు 'ఇన్నాళ్ళు ఆశ్రయమిచ్చి ఆదరించినది, వాసంతిని పెళ్ళిచేసుకోడానికని తెలిసింది 'ఛీ! తుచ్ఛమైన మగవాడు ఎంతకైనా తెగిస్తాడు అనుకున్నాను అలాంటి మగవాడు నా మగడు కాదనే అనుకున్నాను మగువలో మగతనం తెచ్చుకున్నాను. కానీ ... వాసంతి త్యాగశీలి. నిజం చెప్పాలంటే పిచ్చిది 'తాను ప్రేమించి సర్వస్వం అర్పించిన ప్రియుడు చంద్రం, తన ప్రాణస్నేహితురాలు మల్లికకు కొన్ని కాని పరిస్థితులవల్ల తాళికడుతున్నాడట. తాను చూసిందట సహించి వచ్చిందట అది త్యాగమట – తిట్టాను – కొట్టాను. పాపం! వాసంతికి భగవంతుడు పెట్టిన ప్రేమభిక్ష అంతే అనుకున్నాను.

వాసంతి 'తండ్రిపేరు చెప్పలేని బిడ్డను కనలేను, పోషించలేను, అని ఏడ్చింది కనడానికి పోషించడానికి దూరమైన నేను ఆ బిడ్డను నా కన్నబిడ్డగా లోకానికి చెబుతానని, నీ శోకం మరిపిస్తానని ప్రమాణం చేశాను వాసంతి గత జీవితాన్ని మర్చిపోయి ఒకప్పుడు తనని ప్రేమించి నిరాశ చెందిన భాస్కర్ ఛైర్మన్‌గా వుంటున్న కాలేజీలో చేరి ఆతనింట్లో స్థిరపడింది. నాబిడ్డగా పేరున్న సుజాతను తన బిడ్డగా చూసుకుంది 'ఆ కన్నతల్లి కడుపు పేగులు ఎంతగా కమిలిపోయాయో ? అక్కడ దగ్గర తన బిడ్డ పెరుగుతున్నందుకు ఎంత మురిసిపోయాయో, నేను ఊహించగలిగాను. ఆ బిడ్డని నా బిడ్డగా పెంచుకున్నాను అది పెరిగి పెద్దదయింది. క్షణాల్లో బాయ్‌ఫ్రెండ్‌గాడు ప్రత్యక్షమయ్యాడట పిల్లను గట్టిగా చీవాట్లు పెట్టాను.

ఒకనాడు .... ఏనాడో తాళిగట్టిన మా ఆయన ఈనాడు జ్ఞాపకంవచ్చి 'కళ్యాణీ !, అంటూ తిరిగొచ్చాడు ఆనాడే నా బిడ్డ తండ్రెవరని అడిగింది నేనేమని సమాధానం చెప్పను జీవితం ఒక కాగితమనా ? అది చింపి పారేస్తే చిరిగేది కాదని అనా ? అబలను కాదనా ? బలవంతురాలినని ఎదిరించనా ? అగమ్యగోచరంగా వున్న నా మనస్సు, అడవిలో కాచిపోయిన వెన్నెలలా వున్న నా వయస్సు ఒక్కసారిగా పోటీ చేశాయి.

ఓడిపోయిందా నా మనస్సు ?

వాసంతి బ్రతుకు వికసించిందా ?

సుజాత ఏమయింది ?

నా మాంగల్య భాగ్యం నాకు దక్కిందా :

మీరు మనసారా ఆరాధించే హాస్యనటుడు ఈ చిత్రంలో వున్నాడు అతని కథే చెప్పటం మర్చిపోయాను నాకు పద్మనాభమంటే చాలా యిష్టం. ఎంత బాగా చేశాడంటే ఈ సినిమాలో అతని జీవితంలో ఒక మైలురాయి అందుకనే మీరు తప్పకుండా ఈ చిత్రం చూడాలి. ఉంటాను మీరు అనుక్షణం నా పాటలు వినడానికి ఆశించే

మీ

పద్మశ్రీ శ్రీమతి భానుమతి రామకృష్ణ

అభిమాన ప్రేక్షకులకు నమస్కారాలు !

ఈ 'మాంగల్య భాగ్యం' చిత్రంలో నేను ప్రథమంగా ద్విపాత్రాభినయం చేసే అవకాశం కలిగింది నాకు ఆపోజిట్ రమాప్రభ, ఆమెకు డబల్‌రోల్ చేసే ఛాన్సు కలిగింది.

ఇంకొక అదృష్టమేమిటంటే, మహానటి పద్మశ్రీ భానుమతిగారు ఈ చిత్రంలో కీలకపాత్ర ధరించడం, అపూర్వంగా నటించడం, మధురమైన పాటలను తానే స్వరకల్పనచేసి, పాడి, సంగీతప్రియులకు వీనులవిందు చేయడం, హృదయపూర్వకంగా మాకు సహకరించి చిత్రవిజయానికి దోహదం చేసినందుకు నా ధన్యవాదాలు–

ఇక ....

ఇందులో నటించిన ప్రతినటుడు, నటీమణి తమ పాత్రలకు ప్రాణంపోసి జీవించారు

అన్నిరసాలు మేళవింపబడిన ఈ చిత్రంలో హాస్యరసానికి ప్రాధాన్యత యిచ్చి అతి సమర్థవంతంగా పోషింపబడింది.

అలాగే సంగీతంకూడా.... నా ఆప్తుడు కోదండపాణి మా చిత్రాలకు సంగీతామృతం కురిపించేవాడు. ఆ భాగ్యం మాకీ చిత్రానికి కలగలేదు. అయినా అతని సహచరుడైన M. ముత్తు ఆ స్థానాన్ని అలంకరించి, వీనుల విందైన సంగీతాన్ని తృప్తిగా సమకూర్చాడు

అందరి నటీనటుల, సాంకేతిక నిపుణుల పంపిణీదారుల సహకారాలతో ఈ చిత్రం నిర్మింపబడింది.

ఈ చిత్రంలో ప్రథమంగా నిర్మాత అయ్యాడు మా అబ్బాయి మురళి

ఈ చిత్రాన్ని మీకు సమర్పించి, దర్శకత్వం వహించే బాధ్యత నాకు కలిగినందుకు నేనెంతో అదృష్టవంతుణ్ణి.

చూసి ఆనందించి, ఆశీర్వదించండి,

అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడూ

మీ ఎవర్‌గ్రీన్

పద్మనాభం.

— పాటలు —

పాట నెం. 1 రచన ; సి. నారాయణరెడ్డి

పాడినవారు : యస్.పి. బాలసుబ్రహ్మణ్యం,
పి సుశీల, కోరస్

పల్లవి :

భాస్కర్ . ఛాలెంజ్ ! మెరుపులాగా ఉరుకుతున్న
అమ్మాయీ

వాసంతి : ఛాలెంజ్ ! మబ్బులాగా ఉరుకుతున్న
అబ్బాయీ

భాస్కర్ : హేయ్ ! అందంచూస్తే పొంగని ఆడది
వుంటుందా ?

తుమ్మెదవస్తే లొంగని పువ్వే వుంటుందా ?

వాసంతి : హొయ్ హొయ్, ఎన్నో తుమ్మెదలున్నా
వాటికి ఏముంది విలువ ?

మనసిచ్చే జాబిలీ వస్తేనే విరబూస్తుందీ
కలువ –

బాయిస్ : మేడం మేడం సవాల్ సవాల్

గర్ల్స్ : మిస్టర్ మిస్టర్ సవాల్ సవాల్

బాయిస్ : వెల్‌కం, వెల్‌కం, కమాన్ కమాన్

గర్ల్స్ : గుడ్‌లక్, గుడ్‌లక్ గెటాన్ గెటాన్ –

చరణం 1

భాస్కర్ : వింతగా మెరిసే గులాబీ – ఎంత వెల సిది ?

వాసంతి : అందాలేవో కొనగలవేమో ? హృదయాలు
కొనలేవు

పదపదవోయి ఓ వ్యాపారీ – ।ఛాలెంజ్।

చరణం 2

భాస్కర్ : తీయగా పలికే ఓ చిలకా – వేయనా పాచికా

వాసంతి : అది చదరంగం – ఇది అంతరంగం
ఆ ఆట, ఈ చోట సాగదులేవోయ్ –
జారి పోవోయ్ ।ఛాలెంజ్।

పాట నెం. 2 రచన : పింగళి

పాడినవారు : పద్మశ్రీ భానుమతి రామకృష్ణ

రామకథ మరి మరి అనరాదా –
జన్మ తరించునులే ! ।రామకథ।
పరమాత్ముడు తానె – సందియమేలా
ప్రభునామం మించి పెన్నిధి మనకేలా ? ।రామకథ।
పరశురాముని గర్వం అణచెనట – అవని
భక్తులగాచే – దేవుడట ....
పదములె – గానమట – రామా
పదములె – ధ్యానమట – రామా
పదములె – శరణమట – రామా
పదములె – రమ్యమట – రామా
పదములె – గమ్యమట – పదములె – మోక్షమట –
నమ్మిన – ధన్యమట ... . ।రామకథ।

పాట నెం. 3 రచన దాశరథి

పాడినవారు : పి. సుశీల, వాణీజయరామ్

పల్లవి : అందాలా యీ మల్లెలమాలా
మెడలో నవ్వె నీ వేళా –
ఆశలు తీరెనులే – ।అందాలా।

చరణం 1

మల్లిక : పువ్వులు రెండు – మాల ఒకటి
ఇరువురి స్వంతం కాదా –
వాసంతి : మాలికలోని మధువును కోరే –
తుమ్మెద నీదే కాదా –
మల్లిక : వేచిన సమయం
వాసంతి : దక్కెను నీకే –
మల్లిక : ఈ నాటితో –
వాసంతి : నీ జీవితం –
మల్లిక : ఉయ్యాలలూగిందిలే – ।అందాలా।

చరణం 2

వాసంతి : మెడలో తాళి – మెరిసే చెలియా –
నీ నోము పండెనమ్మా –
మల్లిక : కోరిన వరునీ – కొంగు ముడేసి
నీ పెళ్ళి చేతునమ్మా –
వాసంతి : అది కలయేనే

మల్లిక : అది నిజమానే
వాసంతి : రాధమ్మలోని బాధ
మల్లిక : గోపాలు డెరుగలేడా ?
గోపాలకృష్ణ హృదయం –
వాసంతి : చెలి సత్యభామ నిలయం.... ।అందాల।

పాట నెం 4 రచన : వీటూరి
పాడినవారు : పద్మశ్రీ భానుమతి రామకృష్ణ

ఇద్దరి తల్లుల వరమిదే.... ఇంట వెలసెనే
ఆనంద నిలయమే – నా తనువు పొంగెనే

చరణం 1 ఒకరికి కన్నుల్లో మిగిలెను కన్నీరే
ఒకరికి గుండెల్లో విరిసెను పన్నీరే –
కృష్ణుడు నినుపోలిన బిడ్డడేనమ్మా –
ముద్దు, మురిపెం యశోదవేనమ్మా –
కన్నుల వెన్నెలనే – దేవుని కానుకవె –
మదిలో వ్యధలూ మరిచానే –
ఆనంద నిలయమై నా తనువు పొంగెనే ।
।ఇద్దరి।

చరణం 2 మమతల రాగాలే పొంగెను నాలోన
మీ అమ్మ శోకాన కృంగెను లోలోన
జీవితమన్నది చదరంగమేనమ్మా –
ఎవరికి ఎవరో చిత్రమే నమ్మా –
ఇది విధి కల్పించిన జీవితబంధము
నురాగం – అనుబంధం – పూర్వజన్మ
పుణ్యమే
ఆనంద నిలయమై నా తనువు పొంగెనే !
।ఇద్దరి।

Song No. 5 Lyric . Tony
Sung by : Padmasree Smt. Bhanumathi Ramakrishna

I Let me Shy Let me cry
When I am blue

Let me go away from this lonely town
Won't be long till my song here is
through cause I know, I am on
my last around.

All the love I could steal
beg or borrow

cannot heal, all this pain in my soul
what is love but a prelude to sorrow
with a heart break a lop for your goal
and here I go now now you know
where I am leaving
I have got the blues what can I do
good-bye.

- Let me Shy Let me cry -

II Even I can sing your kind of music
Rock and soul sounds you here round
The mod mod rythm that gives you
satisfaction
In my music has always been found
You are not telling something
new to my nation
Even I can feel that vibration
It is moving moving round and round
and round.

III I am gonna swing it too
I am gonna do it like
I have never done before
I find my spirits soar
and makes me cry for more
and now I also feel that suddenly fly

We must make our lives into a song
To comfort the sad, make the weak be
strong
And spread our wings do a thousand things
That makes us glow for the world to know
That makes us, share our love to all
mankind
to every race and every creed that
we may find.

- I am gonna swing it too -

Some day some time
There be a world subblim where all is calm
Just peace and love you will find
Loo - Loo... Loo Loo Loo.. Loo...

- I am gonna swing it too -

పాట నెం. 6 రచన ; కొడకండ్ల అప్పలాచార్య
పాడినవారు ; పద్మనాభం, ఎల్. ఆర్. ఈశ్వరి

పల్లవి ; బ్రాండీ : బాగుంది
భలే గమ్మత్తుగానే వుంది
మైకం ఎక్కింది
తల తిరగేసి తంతోంది_

సడకలు తడబడు ఖుషీలో
హుషారు పెరిగే నిషాలో
తాగుతు, వాగుతు, నవ్వుతు వుందామా
బాగుందా, చెల్లాయిగారూ ॥బ్రాందీ॥

1 చరణం ;

లచ్చు ; ఒంటికి ఏదో తిమ్మిరి పట్టెను
తియ్యగ నిమరవె బేబీ

గులాబి ; చక్కిలిగింతలు నాలో పుట్టెను
కౌగలించుకో లచ్చూ

సచ్చు ; ఆనందం యిదే యిదే
లా చేద్దాం పదే పదే

లచ్చు ; ఆకాశం పట్టుకు ఊగీ
చందమామపై నడిచేద్దాం—దపా-దపా-దపా

సచ్చు ; 'దపా' కాదు అన్నయ్యగారూ ! 'పదా'

లచ్చు ; అయ్యో! చెల్లాయిగారూ, 'పదా, కాదండీ,
అది 'దపానే— ।బ్రాందీ।

2 చరణం ;

సచ్చు ; అన్నయ్యగారూ—మమ్మీ డాడీలాగున్నారు

లచ్చు ; ఔను చెల్లాయిగారూ—ఇది డాడీ—ఇది మమ్మీ
డాడీ నువ్వుకూడా పుచ్చుకుంటావా మందు ?

సుందర్ ; రేయ్—

లచ్చు ; ఒకటో నెంబరు రౌడీ నేను
ఎవరైనా డోంట్ కేర్

సచ్చు ; మమ్మీ అయినా డాడీ అయినా
భయమేలేదు కొడతాం—డిష్కుం డిష్కుం

లచ్చు ; కొండైనా ఫడాల్ ఫడాల్
చెట్టైనా ఛటేల్ ఛటేల్
ఈరోజే రైళ్ళూ బస్సులూ
టక్కున మేము ఆపేస్తాం
కేర్ఫుల్, కేర్ఫుల్, బి కేర్ఫుల్ ।బ్రాందీ।

పాట నెం. 7 రచన : చెరువు ఆంజనేయ శాస్త్రి

పాడినవారు : యస్. పి. బాలసుబ్రహ్మణ్యం

పల్లవి :

రాజా : నీలిగగనాల తాకే – శిఖరాలపైన
వెలసింది మన ప్రేమ సీమ –

సుజాత : పూలతేరులో – గాలి ఊయల్లో
తేలిపోదామురా ప్రియా –

చరణం 1

సుజాత : పొంగే నా యవ్వనం – బంగారు చేపలా
నిగ నిగలాడుతూ – నీటిలో ఆడగా –

రాజా – కదిలే అందాలకే – గాలం వేయనా ?
కౌగిలిలో నిన్నే దాచుకోనా ?

సుజాత తనువు పులకించగా – వయసు కవ్వించగా
నా అందాలు చందాలు – నీవే కాగా ।నీల।

చరణం 2

రాజా : ఈ పైరుగాలికీ – నీ పైటజారితే
పైటలో పరువాలు ఏమైపోతాయీ

సుజాత : నీ చిలిపి కళ్ళను కాపుంచుతాను
ముద్దులు ముడుపుగా చెల్లించుతాను –

రాజా : మనసు దోచేశాను – మమత పెంచేస్తాను –

ఇద్దరు మధుర రాగాల భోగాల మైమరచేము ।నీలి।

పాట నెం. 8 రచన : దాశరధి

పాడినవారు : యస్. పి. బాలసుబ్రహ్మణ్యం

పల్లవి : రావేలనే సఖి ! ప్రియా ! రాధా !
కలకాలం అనురాగం నా మదిలోన
నింపేవు కాదా !

చరణం 1 ఉరుముల మెరుపుల కురిసేను మేఘం
పదే పదే నిను కోరేను హృదయం
ప్రేమేదైవం దైవమే ప్రేమ
వీడదులెవే ఈ రాగబంధం – ।రావేలనే।

చరణం 2 దాచిన వలపు దోచేటి తరుణం
చూడని సొగసు చూసేటి సమయం
యింకా యెందుకు నీకే బిడియం ?
ఇరువురిదేనే ఈ ఆనందం


పద్మనాభం సమర్పించు రేఖా & మురళీ ప్రొడక్షన్స్
మాంగల్యభాగ్యం
దర్శకత్వం
బి.పద్మనాభం
నిర్మాత. బి.మురళి
లక్ష్మీ ఫిలిమ్స్